RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 173 పేజీలు: 08సోమవారం08 డిసెంబర్2025




# గజ గజ వణుకుతున్న తెలంగాణ

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యంగా ఉదయం వేళల్లో ఉష్ణోగ్రతలు 6-9 డిగ్రీల టెంపరేచర్లు నమోదవుతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. పిల్లలు, వృద్ధులపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపింది. డిసెంబర్ 10, 11, 12, 13 తేదీల్లో చలితీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరించింది.ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వివరించింది. హైదరాబాద్ లో 9-12 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, చలితీవ్రత పెరగనున్న క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## ఉచితంగా మరో రెండు సరుకులు.

ప్రజా గొంతుక డెస్క్ఏపీలో రేషన్ కార్డు ఉన్నవారికి కూటమి ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. ఇప్పటివరకు రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, పంచదార, గోధుములు వంటి ఇంట్లోకి అవసరమయ్యే నిత్యావసర సరుకులు అందిస్తున్నారు.వీటిల్లో మరో రెండింటిని ప్రభుత్వం కలిపింది. ఇక నుంచి రేషన్ కార్డుదారులకు రాగులు, జొన్నలు కూడా ఉచితంగా అందించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. మొన్నటివరకు రాయలసీమ జిల్లాల ప్రజలకు మాత్రమే వీటిని ఫ్రీగా అందించారు. ఇకపై ఉత్తర కొస్తా జిల్లాల్లో కూడా దీనిని అమలు చేయనున్నారు. ఈ నెల నుంచి ఇది అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.



## ఘనంగా విజయ్ దివస్ జరుపుకోవాలి

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపార్టీశ్రేణులకుపిలుపునిచ్చారు.నియోజకవర్గ కేంద్రాల్లోని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని, డాక్టర్ బీఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేయాలని చెప్పారు.






## పోటీ పక్క రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో..

### గ్లోబల్ సమ్మిట్‌కి సర్వం సిద్ధం!

ప్రజా గొంతుక డెస్క్ పోటీ పక్క రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో అంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. గ్లోబల్ సమ్మిట్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సమ్మిట్ ద్వారా 2047నాటికి 3 ఫైనాన్షియల్ మెగా-గోల్స్ సాధించే లక్ష్యంగా ముందుకెళ్తోంది రేవంత్ ప్రభుత్వం.ముఖ్యమంత్రి తమ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' తర్వాత మరో లెక్క" అంటూ రాష్ట్ర భవిష్యత్తుపై తమ మహా సంకల్పాన్ని ప్రకటించారు.తెలంగాణ ప్రజల ఓటుతో అధికారం చేపట్టిన తర్వాత తమ ప్రస్థానం జాతి కోసం.. జనహితం కోసం సాగిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలన శిథిలాల కింద ఉన్న నవతరానికి తాము కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశామని.. అలాగే రుణభారంతో ఉన్న రైతులకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపామని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో సీఎం బ్రదర్స్ పాలన

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో సీఎం అండ్ సన్స్ మోడల్ ఉండేదని.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అది సీఎం అండ్ బ్రదర్స్ మోడల్‌గా మారిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆరోపించారు.



## గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం



ప్రజా గొంతుక డెస్క్ డల్లాస్ నగరంలో వేలాది మంది తెలుగు ప్రవాసులను ఉద్దేశిస్తూ మంత్రి నారా లోకేష్ భావోద్వేగంగా మాట్లాడారు. కష్ట సమయంలో పార్టీకి అండగా నిలిచిన ఎన్ఆర్ఐలను "గా అభివర్ణించారు. ఎన్డీఏకి ఆంధ్రప్రదేశ్‌లో 175 సీట్లలో 164 సీట్ల చారిత్రాత్మక విజయం సాధించడంలో ప్రవాసుల పాత్ర అమూల్యమని కొనియాడారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం08
డిసెంబర్2025



## బికెఆర్ ఫౌండేషన్ 10వ ఉచిత వైద్య శిబిరం

– ప్రారంభించిన బొంగునూరి కిషోర్ రెడ్డికుత్బుల్లాపూర డిసెంబర్ 07 ( ప్రజా గొంతుక ) ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బికెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్ గాజులరామారంలో 10వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మమత హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మమత వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా శివారెడ్డి, రవి కుమార్, శ్రీనివాస్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి, పలువురు స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపశిల్పికి నివాళులు



తుడు%శీ% శంకర్,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు. ప్రజా గొంతుక ప్రతినిధి / కాజీపేట/శాయంపేట(డిసెంబర్06) :రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి 69 వ వర్ధంతి సందర్భంగా మడికొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తుడుం శంకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ దేశాలలో మన భారత దేశ ప్రజల భవితకు, యువకుల భవిష్యత్తుకు మార్గం చూపిన గొప్ప మేధావి, ఆనగారిన బ్రతుకుల్లో అక్షర రూపమై అందరీ హృదయాలలో నిలిచిన మా దీనబంధువు అంబేద్కర్ అని తెలిపారు "మీరు సింహ%శీ%ల బ్రతకండి గాని గొర్రె లుగా, మేకల్లాగా బ్రతకకండి ఎందుకంటే గొర్రెల్ని మేకల్ని కదా బలిచ్చేది"అని మా అమాయకత్వాన్ని గుర్తించారు, అంతేకాదు ఓటు అనే ఆయుధాన్ని మా చేతికిచ్చి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ఇచ్చారు సదా మీ జ్ఞాపకాలతో యువత వారి ఆశయాలను కొనసాగించాలని తుడుం శంకర్ తెలిపారు.




## కనుల పండువగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహొత్సవం.

–పాల్గొన్న బీఆర్ఎస్ శంభీపూర్ క్రిష్ణ ..కుత్బుల్లాపూర్ డిసెంబర్ 07 ( ప్రజా గొంతుక ) పటాన్ చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధి గడ్డపోతారంలో బాశెట్టి వేణు, ప్రదీప్, అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా మాట్లాడుతూ...అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు రోజు ఎంతో బిజీగా జీవనం కొనసాగిస్తున్నారు దానితో పాటు కొంత ఆధ్యాత్మికతకు కూడా సమయం కేటాయిస్తే అందరూ భక్తి శ్రద్ధలతో పాటు సుఖ సంతోషంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి, మాజీ యంపిపి రవీంద్ర గౌడ్, ఉపసర్పంచ్ పెంటేష్, తాజా మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్, నాయకులు అనిల్ కుమార్, శ్రీనివాస్, శ్రీధర్, బాలకృష్ణ, శ్రీశైలం యాదవ్, కొడకంచి నందు, కొడకంచి అర్జున్, కొడకంచి సాయి, బాశెట్టి చందు, బాశెట్టి కార్తీక్, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రినోరా ఈఎన్టీ హాస్పిటల్ అండ్ స్పీచ్ థెరపీ" ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 07 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్, సుచిత్ర ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రినోరా ఈఎన్టీ హాస్పిటల్ అండ్ స్పీచ్ థెరపీ సెంటర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవే లక్ష్యంగా ప్రేమే మార్గంగా ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఆరోగ్యసేవలు అందజేస్తూ "ట్రినోరా ఈఎన్టీ హాస్పిటల్ అండ్ స్పీచ్ థెరపీ" పేరుగడించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫాదర్స్ మోడల్ ఫౌండర్, సీనియర్ జర్నలిస్ట్ కీ.శే. మంతెన లింగం కుమారుడు డాక్టర్ మంతెన రవికిరణ్, డాక్టర్ మౌనిక, ఫాదర్స్ మోడల్ స్కూల్ చైర్మన్ మంతెన పద్మ, స్థానిక నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, కుంటి మల్లేష్, తోకల నాగేష్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, కుంట వేణు, నార్లకంటి కుమార్, వీరంశెట్టి, రాముడు యాదవ్, బాల మల్లేష్, జయం చారి, బాబీ, బస్తీ వాసులు ఉపేందర్, నరేష్, బిక్షపతి, ప్రేమ్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 07 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ దుండిగల్ సర్కిల్ పరిధిలో బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహదూర్పల్లి ఇందిరమ్మ కాలనీ లో 11వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ సాధు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, పరశురాం గౌడ్, ధర్మారెడ్డి, రాంబాబు గౌడ్, గోపాల్ రెడ్డి, చారి స్థానిక నాయకులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి మీ ఇంట్లో బిడ్డ గా. వంద సంవత్సరాలు గుర్తుండేపనులుచేస్తా





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ఆదివారం తాండూర్ మండలం మాదారం టౌన్షిప్ కాంగ్రెస్ సిపిఐ పార్టీ బలపరుస్తున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కుశనపల్లి లక్ష్మణ్ ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంచి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రచారంలో ఓటర్లతో మీకు ఎన్నిడబ్బులు ఇచ్చిన ఒక్కరోజులో ఖర్చు అవుతాయి నేను వంద రూపాయలు ఇవ్వను మీకు వంద సంవత్సరాలు గుర్తుండే విధంగా పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. మన పంచాయతీలో అనేక సమస్యలు ఉన్నాయి.నేటి వరకు త్రాగునీటి కోసం అవస్థలుపడుతున్నారు. సరైన రోడ్లు, డ్రైనేజీలు లేవు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మన గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ఒకప్పుడు సింగరేణి కార్మికుల తో కళకళలాడేదో మళ్లీ అలా తీర్చిదిద్దడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వధించాలని, మీరు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయనని మీ ప్రతీ సమస్యకు ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు. .ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి కాంగ్రెస్ సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరామరక్షస్తోత్ర పుస్తకాల పంపిణి

గజ్వేల్ డిసెంబర్ 07 ( ప్రజా గొంతుక ) భద్రాచల దేవస్థాన సీతారాముల కళ్యాణానికి 2 సార్లు గోటి తలంబ్రాలు అందించిన ఘనత దుబ్బాక భక్తులది అని రామకోటి సంస్థ కొనియాడి వారికీ తిరిగి భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్రం పుస్తకాలు, ముత్యాల తలంబ్రాలు ఆదివారం నాడు బాలాజీ దేవాలయంలో అందజేసిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....లోక కళ్యాణార్థం శ్రీరామరక్ష స్తోత్రం పారాయణం చేయాలన్నారు. శాశ్వతమైన రామనామం ప్రతి ఒక్కరు లిఖించి తరించాలన్నారు. ఈ సందర్బంగా రామకోటి రామరాజును దేవాలయ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ....గత 30సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోగం అన్నారు. మా చేతులతో గోటి తలంబ్రాలు భద్రాచలం అందించి తిరిగి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి ఇవ్వడం రామకోటి రామరాజు నిశ్వార్థ రామభక్తి అభినందనీయం అన్నారు. ఏమి ఆశించకుండా భక్తుల సేవే భగవంతుని సేవగా భావించి చేస్తున్న సేవలు అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజుకే సాధ్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అచ్చి లక్ష్మీ నర్సింహా చార్యులు, చింత నాగేందర్, ఇంగు శివకుమార్ ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.అభివృద్ధి చేసి చూపెడుతా.రాజీవ్ నగర్ కాంగ్రెస్బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మామిడాల లలిత రాజేశం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ఆదివారం తాండూర్ మండలం రాజీవ్ నగర్ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి మామిడాల లలిత రాజేశం గ్రామపంచాయతీ సర్పంచిగా ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు గెలిచిన వెంటనే గ్రామంలో నీటి సౌకర్యాల మెరుగుదల రహదారులు, వీధి లైట్లు, డ్రైనేజీ అభివృద్ధి, ఇతర భౌతిక సౌకర్యాలను మెరుగుపరచడం.అర్హులందరికి పెన్షన్ ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రతి ఇంటికి చేరేలా చేస్తానని మీ అందరికీ మేము అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని రాజీవ్ నగర్ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని పేర్కొన్నారు



## ఉంగరం గుర్తు పై ఓటు వేయండి సుంకిశాల అభివృద్ధికి పాటుపడండి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్ వలిగొండ డిసెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే సేవ చేసే నాయకుడిగా నేను ముందుకు వస్తున్నాను మీరు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి, గ్రామాభివృద్ధికి పాటుపడే వ్యక్తిని గెలిపించాలని సుంకిశాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసినప్పుడు గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసమో మీ అందరికీ తెలుసు అని,అప్పుడప్పుడు వచ్చి ఐదు పదివేలు ఇచ్చే వారి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధి చేసే నాయకుల్ని ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లను సైతం గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మరోసారి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా మద్దెల మంజుల



వలిగొండ డిసెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మద్దెల మంజుల నాగరాజు కు కత్తెర గుర్తు రావడం జరిగింది ఆదివారం ప్రచారం ప్రారంభించి గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించి కత్తెర గుర్తుకు ఓటు వేసి మరొకసారి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు అంతేకాకుండా గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని మరొకసారి గెలిపించాలని కేర్చి పల్లి గ్రామ ఓటర్లను ఆమె కోరారు

# మా సంక్షేమ పథకాలే..మా విజయానికి మార్గదర్శకాలు..





సర్పంచ్ అభ్యర్థి....మచ్చ....అశ్వాపురం : మల్లెలమడుగు గ్రామంలో సిపిఐ, తెలుగుదేశం, బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మచ్చ నర్సింహారావు ఇంటింటి ప్రచారంలో భాగంగా మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని సుమారు మా గ్రామంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి సహకారం మండల కాంగ్రెస్ పార్టీ తోడ్పడుతో 55 ఇందిరమ్మ ఇండ్లు మంజరై పనులు నడుస్తున్నాయని, సుమారు 100కు పైగా కొత్త రేషన్ కార్డులు మరియు పేద ప్రజలకు సన్న బియ్యం, ఫ్రీ బస్సు ,ఉచిత విద్యుత్తు, ఇవన్నీ ప్రజా సంక్షేమం కొరకు కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే నెరవేర్చిందని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ సస్యశ్యామలంగా అభివృద్ధిలో ముందుకు పోతున్న తరుణంలో ఇంకా అనేక సంక్షేమ పథకాలు ఈ గ్రామంలో అందించాల్సి ఉందని గ్రామంలో ఏ ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ కాంగ్రెస్ పార్టీకె ఓటు వేస్తామని భరోసా ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మచ్చ నరసింహారావు తెలిపారు పేదవారికి సంక్షేమ ఫలాలు అందించే దిశగా ఓటు రూపంలో చెప్పాలని 'మచ్చ' ఓటర్లకు తెలియజేశారు సిపిఐ తెలుగుదేశం బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని మచ్చ నరసింహారావు బ్యాట్ గుర్తుకు ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి తెలియజేస్తున్నారు ఇక మచ్చ గెలుపు ఖాయ%శీ% అని ఇక్కడి సిపిఐ తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు

# మరోసారి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



వలిగొండ డిసెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి మండల పరిధిలోని వెల్వర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పసల అన్న మెరి కి ఉంగరం గుర్తు రావడం జరిగింది.ఆదివారం ప్రచారం ప్రారంభించి గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి మరొకసారి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అంతేకాకుండా గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని మరొకసారి గెలిపించాలని వెల్వర్తి గ్రామ ఓటర్లను ఆమె కోరారు.

# జనసేవా దళ్ శిక్షణను ప్రారంభించిన. దండి సురేష్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ అవసరంయువతలో శారీరక ధృడత్వంతో పాటు మానసిక పరివర్తన, సమాజం పట్ల అవగాహన అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం నుండి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్ స్పెక్టర్ కె. మురళి కృష్ణ తెలిపారు. సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ పొందాలని ఆయన సూచించారు. ఖమ్మం ఖమ్మం రూరల్ ఏదులాపూరం మున్సిపల్ పరిధిలో జనసేవా దళ్ శిక్షణా శిబిరం ఆదివారం ప్రారంభమైంది. శిక్షణను సిపిఐ జిల్లా కార్యదర్శి సురేష్, కె. మురళి కృష్ణ ప్రారంభించారు. ముందుగా ఏఐవైఎఫ్ జెండాను సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండి సురేష్, కె మురళి కృష్ణ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా కలిగిన యువత పాలక వర్గాల తీరుతో నైరాశ్యానికి గురవుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగాల కల్పనలో పాలకులు -విఫలం కావడంతో యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత చైతన్యవంతమైన ఆలోచనలతో రాజకీయాల్లోకి రావాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు మద్దతుగా నిలవాల్సి ఉందన్నారు. నిరుద్యోగం పెరిగిన -నేపథ్యంలో పాలకులు కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను, సంక్షేమ పథకాలను సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరుపుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఐదువేల మంది యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తుమన్నారు. శారీరకంగా ధృడత్వం కలిగి ఉన్నప్పుడే మానసిక పరిపక్వత లభిస్తుందని శారీరక ధృడత్వం కలిగి సమాజ ఉన్నతికి కృషి చేయాలని ఆయన యువతను కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలనునిర్వహిస్తున్నామని దండి సురేష్, కె. మురళి కృష్ణతెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట రెడ్డి,సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, సిపిఐ రూరల్ మండల కన్వీనర్ దండి రంగరావు, సిపిఐ ఖమ్మం రూరల్ మండలం నాయకులు వెన్నం భాస్కర్ మిడకంటి పెద్ద వెంకట్ రెడ్డి,రైతు సంఘం నాయకులు మామిడి శంకర్ రెడ్డి, 31వ డివిజన్ కార్యదర్శి దొంతగని వెంకన్న, మండల నాయకులు గణపరపు వీరన్న, రైతు సంఘం సీనియర్ నాయకులు మామిండ్ల నిరంజన్ రెడ్డి,మండల నాయకులు పొన్నెకంటి రామకృష్ణ, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నానాబాల రామకృష్ణ,ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గణపారపు ఉపేందర్, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, మండల ఏఐవైఎఫ్ నాయకులు మామిడాల కిరణ్, ఏఐవైఎఫ్ నాయకులు దొంతగాని ఉపేందర్, మండల ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి, రెడ్డబోయిన వెంకటేష్ 31వ డివిజన్ సహాయ కార్యదర్శి, దండి రమేష్ ఏఐవైఎఫ్ మండల నాయకులు, మెల్లెచెరువు రవి,ఎఐటియుసి జిల్లా నాయకులు మెల్లెచెరువు గురవయ్య, మేళ్ళచెరువు సాయి ఏఐవైఎఫ్ మండల నాయకులు, మిడికంటి అభిరామ్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# త్వరలోనే మల్లన్న క్షేత్రానికిత్రిశక్తిపీఠం పీఠాధిపతులు ఆదిత్య పరాశ్రీ రాక.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)డిసెంబర్07::చేర్యాల::నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రంలోని శ్రీ కాళీ, శ్రీ సరస్వతి, శ్రీలక్ష్మి అమ్మవార్లను శనివారం అయ్యప్ప స్వామి భక్తులతో కలిసి దర్శించుకున్న పాత్రికేయులు, సామాజిక సేవకులు గణేష్ తివారి అనంతరం త్రిశక్తి పీఠం పీఠాధిపతులు డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిని కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయానికి మరియు చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయానికి రావాలని కోరగా సానుకూలంగా స్పందించిన డాక్టర్ ఆదిత్య పరాశ్రీ వారు త్వరలోనే కొమురవెల్లికి, చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయానికి ఆదిత్య పరాశ్రీ వారు రానున్నట్లు గణేష్ తివారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొమురవేల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చేర్యాల మండలకేంద్రంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారి దర్శనం అనంతరం ఆదిత్య పరాశ్రీ స్వామి వారు భక్తులతో మాట్లాడుతారని తెలిపారు.

# సి ఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట వరంగల్ జిల్లా నర్సంపేటలో ఈనెల 5న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, బీసీ జెఏసి జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపుకై ప్రధాని వద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకు వెళ్లాలని, పార్లమెంటులో బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆకాంక్షలను గౌరవించి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఆనాటి కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రస్తుత టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన చేశారని కానీ రిజర్వేషన్లు పెంచకుండానే స్థానిక సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లడం జరిగిందని ఇప్పటికైనా ఇకముందు జరిగే జెడ్పిటిసి, యంపిటిసి, కౌన్సిలర్ల స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని కావున అదే తరహాలో అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష బృందాన్ని ప్రధాని వద్దకు తీసుకువెళ్లి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని అన్నా అదేవిధంగా పార్లమెంటులో దేశ ప్రధాని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్లమెంటు స్థాపింపచేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలని విన్నవించడం జరిగిందని అన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయించి బీసీల ఆకాంక్షలను గౌరవించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు కదారి సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్, మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ లతో పాటు బీసీ నాయకులు పాల్గొన్నారు.



# ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేద్దాం.. పులిగిల్ల ప్రగతికి బాటలు వేద్దాం..

వలిగొండ డిసెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉన్నత విద్యావంతునికి అవకాశం ఇచ్చి పులిగిల్ల ప్రఖ్యాతికి బాటలు వేద్దాం అని స్వతంత్ర అభ్యర్థి బండారి స్వప్న రాములు అన్నారు. ఆదివారం రోజున ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్లి చదువుకున్న ఉన్నతమైన నాయకుడికి ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అందుకోసం ఫుట్ బాల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటుని వేయాలని వారు కోరారు. రాజకీయ అనుభవం లేని వ్యక్తులకు ఓటు వేసి తన ఓటు బ్యాంకును వృధా చేసుకోవద్దని తెలిపారు. మీ ఆశీర్వాదంతో గెలిపించినట్లయితే మొట్టమొదటగా గ్రామాన్ని కోతుల బెడదనుండి పరిష్కారం చూపే మార్గాన్ని ఎంచుకుంటామని వారు తెలియజేశారు. అంతేగాక గ్రామ సమస్యలే నా సమస్యలుగా పరిగణించి వాటి పరిష్కరించడంలో అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం07
డిసెంబర్ 2025



# ఏకగ్రీవ సర్పంచికి అభినందనల వెల్లువ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 7 : మెదక్ జిల్లా. శివంపేట మండలం తాళ్ళపల్లి తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవం అయిన సర్పంచ్ లక్ష్మీ మరియు వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెల్పిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం దిశగా కృషి చేయాలని, ప్రజా సేవను ప్రధాన ధ్యేయంగా కొనసాగించాలని విజేతలకు సూచించినారు. గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని పారదర్శక పాలన అందించాలని ఆకాంక్షించారు. విజేతలను అభినందిస్తూ వారికి భవిష్యత్తు కార్యాచరణలో పూర్తి సహకారం,మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివంపేట మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, ప్రముఖ సంఘ సేవా అవార్డు గ్రహీత బండారి గంగాధర్, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

### ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పిల్లి గుండ్ల తండ

# గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి నూనావత్ జయరాం నాయక్



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం పిల్లిగుండ్ల తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు యొక్క ఆశీస్సులతోజయరాం నాయక్ గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి ఎంతో తోడుండి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడి ఒక కార్యకర్త లెవెల్ నుండి డివిజన్ స్థాయి నాయకులుగా పనిచేస్తూ ఈరోజు నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ పిల్లిగుండ్ల తండా సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి రావడం జరిగింది సందర్భంగా తండా ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసిఅధిక మెజార్టీతో గెలిపించండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మాధవరెడ్డి ఆధ్వర్యంలో తండను మరింత అభివృద్ధి చేసి గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానన్నారుతండ ప్రజల ఆశీస్సులు నాపై ఎల్లవేళలా ఉండి అధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను




### చవాన్ హాస్పిటల్స్ కార్డియాలజీ సెంటర్ ను

# ప్రారంభించిన శ్రీరాములు అందెల

(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో చావన్ హాస్పిటల్స్ యాజమాన్యులు ఉదయ్ చవాన్ వినయ్ చవాన్ చవాన్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటుచేసిన కార్డియాలజీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ చవాన్ హాస్పిటల్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి, ముకేశ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కరుణానిధి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిజెపి ఉపాధ్యక్షులు బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# “సాయి చారి మృతి వృధా కానివ్వం, గ్రామ గ్రామాన పోరాడి బీసీల హక్కులను సాధిస్తాం.”





బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణంలో ఆదివారం బీసీల ప్రాణ త్యాగాలు పోరాటాలు ప్రభుత్వాలకు కనబడడం లేదా సాయి చారి మృతి వృధా కానివ్వం గ్రామ గ్రామాన పోరాడి బిసి హక్కులను సాధిస్తాం బీసీల హక్కుల కోసం, ప్రభుత్వలు హామీ ఇచ్చిన 42% రిజర్వేషన్ అమలు చేయాలని, రాజకీయ పార్టీల మోసాలకు నిరసనగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సాయి చారి మృతి పట్ల బీసీ జేఏసీ, స్వర్ణకారుల సంఘం తీవ్ర సంతాపం ప్రకటించింది, పట్టణం లో బీసీ జేఏసీ, స్వర్ణకా రుల సంఘము ఆధ్వర్యంలో సాయి చారి మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ ని జగదాంబ కాంప్లెక్స చౌరస్తా నుండి అర్చన టెక్సటైల్స్ గుండా ఐబీ చౌరస్తా వరకు నిర్వహించి ఐబీ చౌరస్తా లో కొవ్వొత్తులతో నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్, స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం, బీసీలకు ఇచ్చిన హామీలు అమలు కోసం గత రెండు సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న, వందలాది నిరసనలు, ధర్నాలు, రాస్తా రోకోలు, , రాష్ట్ర బందులు, అనేక సభలు నిర్వహిస్తూ బీసీలంతా తమ గోడును చెప్పుకుంటున్న ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు పట్టించుకోవడంలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఎంత ఉద్యమం చేసిన చివరికి బీసీలకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు, బీసీల కోసం గతంలో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన చివరికి చేదు అనుభవమే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు, ఎంతో ఆవేదనకు గురైన సాయి చారి నిన్న పెట్రోలు పోసుకొని తాగల బెట్టుకొని, శరీరమంతా ఆహుతి అయితుండగా మరణించాడని అతని మరణం వృధా కాకుండా బీసీల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామని ప్రకటించారు, తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణాలర్పించింది పోరాటాలు చేసింది బీసీలేనని ఆనాడు శ్రీకాంతాచారి మరణం తెలంగాణ ఉద్యమాన్ని తట్టి లేపిందని నేటి సాయి చారి ఉద్యమం కూడా బీసీల పోరాటాన్ని రగిలిస్తుందని గ్రామ గ్రామాన పోరాటాన్ని ముమ్మరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు నీలి శ్రీనివాస్, నరెడ్ల శ్రీనివాస్, కొండిళ్ల శ్రీనివాస్ అడిచర్ల సాగర్, లింగన్న పేట విజయ్,స్వర్ణకారుల సంఘము జిల్లా అధ్యక్షులు మట్టెల రమేష్ అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు మద్దెల భవాని ,మంచిర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి బాణాల క్రాంతి గౌరవ అధ్యక్షుడు కొండరన్నయ్య, సింగరేణి బీసీ అసోసియేషన్ నాయకులు బద్రి భూచ్చయ్య, జైపూర్ బీసీ జేఏసీ వేముల మల్లేష్, శ్రీరాంపూర్ బీసీ జేఏసీ నాయకులు నాగరాజు, వేముల కిరణ్, మందమర్రి బీసీ జేఏసీ నాయకులు తడిగొప్పుల రవి రాజా, ఎండి కలీం, స్వర్ణ కారుల సంఘము నాయకులు రాచర్ల గడ్డం బ్రహ్మచారి కోశాధికారి రెండోది రాజేష్ బొజ్జ తిరుపతి శోభన్, ప్రవీణ్, రమేష్ సుబ్రహ్మణ్యం.హరీష్ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్, వార్డు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి



రెబల్స్ ఉపసంహరించుకోవాలి.. లేకుంటే చర్యలు తప్పవు పార్టీ కోసం త్యాగం చేసిన వారికి పదవులు ఇస్తాం: కెఎల్ఆర్ (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో.. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ తరపున నిలిపిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం ఖచ్చితంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.సర్పంచ్, వార్డుల అభ్యర్థుల విజయావకాశలపై ఆయన నివాసంలో పార్టీ ముఖ్యులతో కలిసి సమీక్ష నిర్వహించారు.మహేశ్వరం, కందుకూరు మండల నాయకులు సహా బూత్ కమిటీ, గ్రామ కమిటీలు, ఇందిరమ్మ కమిటీలు, దేవాలయ కమిటీలు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, నాయకురాళ్లు తమ ఊర్లో, బూత్ లో లీడ్ వచ్చే విధంగా కృషి చేయాలని కిచ్చన్న సూచించారు.సర్పంచ్, వార్డు మెంబర్లకు వ్యతిరేకంగా ఎవరూ నామినేషన్ వేసినా... ఉపసంహరించుకుని పార్టీ తరపున నిలిపిన అభ్యర్థులకు ప్రచారం చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. లేకుంటే ఉపేక్షించబోమని... చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గెలుపు గుర్రాలను ఎంపిక చేశాం- మీ సేవలను గుర్తిస్తాం: కిచ్చెన్నకాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన సీనియర్లు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు, ఇతర ఉన్నత స్థానాల్లో అవకాశాలు కల్పిస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. మండల, గ్రామ కమిటీల నిర్ణయం మేరకే గెలుపు గుర్రాలను బరిలో ఉంచామని చెప్పారు. అందువల్ల పార్టీ ఆదేశాలను అందరూ పాటించాలని లక్ష్మారెడ్డి కోరారు.



# ప్రభుత్వ గిరిజన బాలురు వసతి గృహం సందర్శించిన

-విద్యార్థి సంఘం నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గిరిజన బాలుర సంగతి గృహం సందర్శించడం జరిగింది సమస్యల వలయంతో ఉన్న గిరిజన బాలురు వసతి గృహం తక్షణమే నూతన భవనాన్ని నిర్మాణం చేయాలి విద్యార్థులకు తాగునీటి సరఫరా ఆరో ప్లాంట్ చెడిపోయి నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారు లు విద్యార్థులకు బాత్రూం డోర్లు విరిగిపోయిన విద్యార్థుల వైపు కన్నెత్తి చూడని అధికారులు సమస్యలు ఉన్న పరిష్కారం వైపు చూడని అధికారులు వర్షం వస్తే పైనుంచి నీరు కారుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు అధికారులు చట్టం చూపుగా మాత్రం సంక్షేమ శాఖ హాస్టల్లో సందర్శించడం మాత్రమే జరుగుతుంది తప్ప విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయడం లేదు విద్యార్థులతో కలిసి భోజనాన్ని పరిశీలించడం జరిగింది అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది నాణ్యతగా వంట చేయాలని ఒంట ఏజెన్సీ వారిని కోరడం జరిగింది అలాగే కిటికీలు జాలీలు పోయిన ఇంతవరకు జాలీలు ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులు వాపోయారు ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు హాస్టల్ ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హాలింపాష, రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాన్ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ గిరిజన బాలురు వసతి గృహం సందర్శించిన

-విద్యార్థి సంఘం నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గిరిజన బాలుర సంగతి గృహం సందర్శించడం జరిగింది సమస్యల వలయంతో ఉన్న గిరిజన బాలురు వసతి గృహం తక్షణమే నూతన భవనాన్ని నిర్మాణం చేయాలి విద్యార్థులకు తాగునీటి సరఫరా ఆరో ప్లాంట్ చెడిపోయి నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారు లు విద్యార్థులకు బాత్రూం డోర్లు విరిగిపోయిన విద్యార్థుల వైపు కన్నెత్తి చూడని అధికారులు సమస్యలు ఉన్న పరిష్కారం వైపు చూడని అధికారులు వర్షం వస్తే పైనుంచి నీరు కారుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు అధికారులు చట్టం చూపుగా మాత్రం సంక్షేమ శాఖ హాస్టల్లో సందర్శించడం మాత్రమే జరుగుతుంది తప్ప విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయడం లేదు విద్యార్థులతో కలిసి భోజనాన్ని పరిశీలించడం జరిగింది అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది నాణ్యతగా వంట చేయాలని ఒంట ఏజెన్సీ వారిని కోరడం జరిగింది అలాగే కిటికీలు జాలీలు పోయిన ఇంతవరకు జాలీలు ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులు వాపోయారు ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు హాస్టల్ ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హాలింపాష, రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవములు






గద్వాల జిల్లా జిల్లా కేంద్రంలో బీమ్ నగర్ నందు వెలసిన శ్రీ. సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం యందు శ్రీ స్వామివారి బ్రహ్మోత్స వముల సందర్భంగా జాతరకు సంబంధించిన కరపత్రములను గౌరవనీయులు వెంకటాద్రి రెడ్డి, గద్వాల శ్రీ స్వామివారి ఆలయంలో స్వామి వారి జాతర కరపత్రములను ఓపెనింగ్ చేసి స్వామివారి బ్రహ్మోత్స వములు అనగా చిన్న జాతర డిసెంబర్ 10వ తారీఖు బుధవారం రోజునఅం కురారోపణతప్రారంభమై, అదే రోజు సాయంత్రం శ్రీ స్వామివారి కళ్యాణో త్సవం కలదని,ముఖ్యంగా డిసెంబర్ 11 తారీఖు గురువారం రోజున సాయం త్ర06 గంటలకు స్వామివారి రథోత్సవం అత్యంత వైభవోపేతంగా, కన్నుల పండుగగా,గద్వాల పురవీధు లలో శ్రీ స్వామి వారిని ఊరేగిస్తూ రథోత్సవం నిర్వహించబడునని,కావున భక్తులు ఇట్టి స్వామివారి బ్రహ్మోత్సవముల కార్యక్రమంలో విశేషంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు రెడ్డి సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు పత్రికా మిత్రులు గద్వాల పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 07)సూర్యాపేట:ఐఎంఏ,ఐఎంఏ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ అన్నారు. పట్టణంలోని వినూత్న హాస్పిటల్ లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉర్లుగొండ అభివృద్ధి



కమిటీ చైర్మన్ డా.ఊర రాంమ్మూర్తి యాదవ్ తో కలిసి గ్యాస్ట్రో,న్యూరో ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకుంటూ,ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకువస్తాయని చెప్పారు.ముఖ్యంగా గ్యాస్ట్రో, న్యూరో వంటి కీలక విభాగాల్లో ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకుని,తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షణ పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నగేష్,మధుకర్, మాజీ కౌన్సిలర్ లు వెలుగు వెంకన్న, నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

మానవత్వాన్ని చాటుకున్న స్నేహితులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కొలాన్ గూడా గ్రామంలో.. శ్రీనివాస్ మరణ వార్త తెలుసుకున్న స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు.. వారికి తోచిన సహాయంగా కుటుంబానికి అండగా 60 వేల రూపాయలని ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది . అంతేకాకుండా కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..గోరికల బీరప్ప ,కిరణ్ ప్రతాప్, అక్తర్, సుగ్నాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గోపీనాథ్ గౌడ్, మహిపాల్, సుగుణకా రెడ్డి, భూషణ్, నరేంద్ర, శ్రీనివాస్, బాబు, తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆశ్ర సెవెంత్ నేషనల్ సమ్మిట్ విజయవాడలోని-




ఆశ్ర సెవెంత్ నేషనల్ సమ్మిట్ విజయవాడలోని సంయుక్త వేదిక 10 స్టేట్ ప్రెసిడెంట్స్ మరియు పేట్రోన్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసరా అనేది వినియోగదారుల హక్కుల చట్టం 2019 పరిరక్షణ కొరకు ప్రజాస్వా మ్యంలో జరిగేటటువంటి మోసా లను అలాగే ఏదైనా వస్తువు లోపము కానీ , ప్రతి కొన్నా వస్తువుకు ఎమ్మార్పీ రేట్ చూసి కొన్నా తర్వాత బిల్లు కంపల్సరీ గా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ డా. వెంకట జ్యోతిర్మయి ప్రతాపా , ఆసరా చీఫ్ హబీబ్ సుల్తాన్ అలీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం స్టార్ట్ చేశారు. జోగులాం బ గద్వాల జిల్లా నుండి ఆశ్ర ప్రెసిడెంట్ రంగు భరత్, వైస్ ప్రెసిడెంట్ కే. జగదీశ్ ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు.

# సామజిక బాధ్యత టీమ్



-పవులన్న తండ్రి పేరు సవరన్నా బిజ్జారం గ్రామంమల్దకల్ మండలం గద్వాల జిల్లా గత కొంతకాలం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి పెరాలసిస్ రావడంతో రెండు కాళ్లు పడిపోయి మంచంకే పరిమితమయ్యాడు ఈయనకు భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.ట్రీట్మెంట్ కోసమే ఇప్పటికే చాలా ఖర్చయిందని హాస్పిటల్ ఖర్చులకు కొంత ఆర్థిక సహాయం అందిస్తే ఆరోగ్యాన్ని బాగు చేసుకొని పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకుం టానని సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్ ను రిక్వెస్ట్ చేయడం తొ బిజ్జారం గ్రామంకు వెళ్లి పవులన్న ను పరామర్శించి ఆయనకు టీమ్ ద్వారా 42,300/-రూ పాయలు అందజేయడం జరిగింది.



# జోగులాంబ గద్వాల జిల్లా ప్రజావాణి రద్దు

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు- 2025 దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగు తుందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని, కార్యాల యానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని కోరారు.





# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసుకుందాం బండ రాజు

యువ నాయకుడు.బండ రాజు ప్రచారంలో దూసుకెళ్తున్న నాయకులు . (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:) రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం, కొలనుగూడ గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా బండ రాజు గ్రామ ప్రజల ఆశీర్వాదాలను కోరుతున్నారు.గ్రామంపై సంపూర? అవగాహన కలిగిన యువకుడిగా, గ్రామ అభివ ృద్ధికి పలు విధాలుగా సేవలు చేసిన అనుభవం తనకు ఉందని తెలిపారు.చదువుకున్న వ్యక్తిగా,కులమత భేదాలు లేని వాతావరణాన్ని గ్రామంలో నెలకొల్పడానికి క ృషి చేస్తానని,గ్రామపంచాయతీ వ్యవస్థపై పూర్తి అవగాహనతో ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బండ రాజు చెప్పారు.మన కొలనుగూడ గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ,ఇంకా అభివ ృద్ధి దిశగా తీసుకెళ్తాను.ఎల్లప్పుడూ మీ గురించి ఆలోచించే వ్యక్తిని.నాకు మీ ఆశీర్వాదం, మద్దతు ఇవ్వండి,అని ఆయన గ్రామ ప్రజలను కోరారు. బండ రాజు కొలనుగూడ , గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బండ వేణుగోపాల్, మహేందర్, మల్లేష్, సలీం,దేవేందర్, రామక ృష?,చంద్రశేఖర్, శంకర్, జంగయ్య,ట్రాక్టర్ మల్లేష్,రజనీకాంత్,బన్నీ, మధు, శివ, రాకేష్, ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల గద్వాల పూర్వ విద్యార్థులతో సూచిక బోర్డు ఏర్పాటు




జోగులాంబ గద్వాల జిల్లాశ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల గద్వాల పూర్వ విద్యార్థులు కలసి గద్వాల ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై సూచిక బోర్డును ఏర్పాటు చేసి అట్టి బోర్డును గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. హైదరాబాదు నుంచి కర్నూలు నుంచి గద్వాల మీదుగా రాయచూరు ప్రాంతానికి గాని ఐజా ప్రాంతానికి గాని వెళ్లే భారీ వాహనాలకు ఉదయము 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు గద్వాల పట్టణ కేంద్రంలోకి అనుమతి లేదని ఈ సమయాల్లో భారీ వాహనాలు ఔటర్ రింగ్ రోడ్డు వైపు వెళ్లాలని సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. భారీ వాహనాలు గద్వాల ప్రాంతం లోకి అనుమతి లేదని ఔటర్ రింగ్ రోడ్డు వైపు వెళ్లాలని సూచిక బోర్డును ఏర్పాటు చేసిన శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ బాలచం ద్రుడు క ృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రు డు, ట్రాఫిక్ కానిస్టేబుల్,శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు హెచ్ కె బషీర్ అహ్మద్, డాక్టర్ మహేష్, రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ అన్వర్, సతీష్, ప్రభాకర్, ఉస్మాన్, నూర్ సలాం ఉన్నారు.

# చర్ల మండల అభివృధియే నాలక్ష్యం.





సర్పంచ్ అభ్యర్థి బేతంచర్ల నర్సవేణి.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బేతంచర్ల నర్సవేణి చర్ల మేజర్ గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు సీనియర్ బిజెపి నాయకులు జనసేన బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా వస్తున్నారు. నర్సవేణి మాట్లాడుతూ.ఓటర్ మహాశయులారా ఒక్కసారి ఆలోచించండి పదవుల కోసం రాజకీయాలు చేస్తున్న నాయకులు కావాలా నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులు కావాలో ఒక్కసారి ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను. మీ పవిత్రమైన అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించినట్లయితే పంచాయతీ అభివ ృద్ధి కోసం అనునిత్యం శ్రమిస్తానాని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఇబ్బందులను గుర్తించి వెనువెంటనే శాశ్వత పరిష్కారం చేస్తాను.సెంట్రల్ లైటింగ్ సిస్టం నీటి సమస్య రోడ్ల సమస్య డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అందేలా క ృషి చేస్తాను అని త్రికరణశుద్ధిగా ( మనసా వాచా కర్మణా ) ప్రమాణం చేస్తున్నాను.కావున మీ అమూల్యమైన పవిత్రమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరుకుంటున్నాను.అనిచర్ల మండల ఓటర్ల ను కోరుచున్నాను.

# జోగులాంబ గద్వాలజిల్లా సమగ్రాభివృద్ధి కోసం



-'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'లో కీలక ప్రతిపాదనలు జోగులాంబ గద్వాల జిల్లా సమగ్ర ప్రాంతీయ అభివ ృద్ధి లక్ష్యంగా, సీనియర్స్ ఫోరం, జోగులాంబ గద్వాల జిల్లా తరపున కీలకమైన అభివ ృద్ధి ప్రతిపాద నలను 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' (డిసెంబర్ 8-9, 2025) ఎజెండాలో చేర్చాలని రాష్ట్ర నాయకత్వానికి అభ్యర్థన అందింది.?గౌరవనీయులైన డా. మల్లు రవి గారికి (మాజీ ఎంపీ, చైర్మన్ టి పిసిసిక్రమశిక్షణా కమిటీ) ఈమేరకుఒ కలేఖసమర్పించబడింది. నీతి ఆయోగ్ గుర్తించిన వెను కబడిన ప్రాంతంగా, జాతీయ రహదారి-44పై వ్యూహాత్మక స్థానం కలిగి, జూరాల ప్రాజెక్ట్ నీటి లభ్యత ఉన్నప్పటికీ, గద్వాల జిల్లా అభివ ృ ద్ధిలో వెనుకబడి ఉందని ఆ లేఖలో స్పష్టం చేశారు.?కోట్ "గద్వాల జిల్లాలో ప్రసిద్ధి చెందిన చేనేత చీరలు, గొప్ప వ్యవసాయ సామర్థ్యం, చారిత్రక వారసత్వం రూపంలో అపారమైన అభివ ృద్ధి సామర్థ్యం ఉంది. ఈ ప్రతిపాద నలను సమ్మిట్‌లో చేర్చడం ద్వారా తెలంగాణ 2047 విజన్‌కు అనుగు ణంగా దీరికాలిక ప్రాంతీయ అభివ ృద్ధికి పునాది పడుతుంది," అని సీనియర్స్ ఫోరం, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు శ్రీ కె. మోహన్ రావు తెలిపారు. ప్రతిపా దించిన ప్రధానాంశాలుప్రాంతీయ అభివృద్ధి ఎజెండాలో చేర్చాలని అభ్యర్థించిన ఐదు ప్రధాన అంశాలు: సీడ్ హబ్ ఏర్పాటు,జూరాల సాగునీటిని ఉపయోగించుకుని వ్యవ సాయం, విత్తన పరిశోధన మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాప న,విద్యా సంస్థల బలో పేతం,ఉన్నత విద్య మరియు సాంకేతిక సంస్థలను ఏర్పాటు చేయడం, ద్వారా స్థానిక యువత కు, ప్రత్యేకించి ఇంజనీరింగ్ గ్రాడ్యు యేట్లకు ఉపాధి అవకాశాలు కల్పిం చడం.చేనేత రంగం ఆధునికీ కరణ,: గద్వాల చేనేత (చీరల) పరిశ్రమకు నైపుణ్యాభివ ృద్ధి, ఆధునికీకరణ, మెరుగైన మార్కెటింగ్ మద్దతుతో జాతీయబ్రాండింగ్‌నుకల్పించడం.పర్యాటకఅభివ ృద్ధి:హంపీ-జోగులాంబ శక్తి పీఠం మార్గాన్ని, గద్వాల కోట, రంగనాయకల దేవాలయం వంటి చారిత్రక సర్క్యూట్ లను మెరుగుపరచి, యునెస్కో హెరిటేజ్ గుర్తింపు కోసం క ృషి చేయడం.?పారిశ్రా మికీకరణ: వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, చిన్న మరియు మధ్య తరహా సంస్థల ఏర్పాటు ద్వారా స్థానిక వనరులకు అనుసంధానించబడిన ఉద్యోగ కల్పన యూనిట్లను స్థాపించడం.ఈ ప్రతిపాదనలను సమ్మిట్ కమిటీ పరిశీలనకు ఉంచి, వాటిని వెంటనే అమలు చేయాలని సీనియర్స్ ఫోరం రాష్ట్ర నాయకత్వాన్ని కోరింది.కె. మోహన్ రావు:అధ్యక్షులు, సీనియర్స్ ఫోరం, జోగులాంబ గద్వాల జిల్లాఫోన్: 9989714173.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం08 డిసెంబర్2025



# అయ్యప్ప స్వామి నామస్మరణను స్మరించండి

ప్రజా గొంతుక న్యూస్ '(చౌటుప్పల్) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో అదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా పాలడుగు వెంకటేశం-వందన దంపతుల కుమారుడు సాత్విక్ పుట్టినరోజు సందరరేగామరియు ఐలాపురం నగేష్ స్వామి-శివరాణి 18వ శబరి యాత్ర టేకుమట్ల దామోదర్ రెడ్డి-మమత 18వ శబరి యాత్ర సందరరేగా అన్న ప్రసాద వితరణ చేసినారు ఈ సందరరేగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ అయ్యప్ప మాల వేసిన స్వాములు అబద్ధం ఆడకుండా నిజం మాట్లాడే విధంగా ప్రయత్నం చేసి అయ్యప్ప స్వాములను మాలవేయని సామాన్య భక్తులు అయ్యప్పలను ఆదర్శంగా తీసుకొనే విధంగా ప్రవర్తించాలి అలా ఉన్నప్పుడే దేవదేవుడు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మనలను ఎల్లప్పుడూ కాపాడుతాడు అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులుకామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, పాలడుగు ప్రకాష్,సుర్వీ నరసింహా గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్, తాడూరు పరమేష్,నాంపల్లి అంజయ్య,గుర్రం వెంకటేశం సోమారం సత్తయ్య, భువనగిరి శ్రీను, దాచేపల్లి రాజు నాంపల్లి రమేష్, నాంపల్లి శ్రీను,నీల సత్యనారాయణ,పెద్దగోని రమేష్ గౌడ్,కుంటల శశికాంత్,మాదాని సంపత్, దోర్నాల పాండు,ఇమ్మడి ఈశ్వర్, సింగిరికొండ మనీష్,కళ్లెం కృష? తదితరులు పాల్గొన్నారు



# సర్పంచిగాఆశీర్వధించిగెలిపించండి

ఒక్క అవకాశం ఇవ్వండి మీ ఇంటి పెద్ద కొడుకుగా గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా. ముజాహిద్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చంద్ర భూపాల్ రావు. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చంద్ర భూపాల్ రావు అన్నారు.ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించే విధంగా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.గత పాలనకు పదేళ్ళ కాలంలో జరుగని అభివృద్ధిని నేను చేసి చూపిస్తానని అన్నారు.గ్రామ ప్రజలు తమ అమూల్య మైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా సేవకునిగా పనిచేస్తానని అన్నారు.అదేవిధంగా సర్పంచిగా నన్ను,10 మంది వార్డు మెంబర్ అభ్యర్థులను కూడా గెలిపించాలని ప్రజలను కోరారు.



# బదిలీ కార్మికుడికి ఆర్థిక సహాయం..

అందజేయడం జరిగింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/7 అశ్వాపురం మండలంలోని ఆమెర్ద కాలనీకి చెందిన ఇరుగు సాంబశివరావు ఐటీసీ పి ఎస్ పీ డి కర్మాగారంలో బదిలీ కార్మికుడిగా పని చేస్తున్నాడు.. అయితే ఇతను గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు... అతని వైద్య ఖర్చుల కోసం.. ఐటీసీ లో పని చేస్తున్న మాదిగ ఉద్యోగులు (ఎం ఈ ఎఫ్ )మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అతని స్వగృహానికి వెళ్లి యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు...అలాగే సాంబశివరావు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమం లో . కమిటీ అధ్యక్షులు మిరియాల నరసింహారావు,గౌరవ అధ్యక్షులు చక్కా వెంకటేశ్వర్లు,సీనియర్ నాయుకులు కేసుపాక నరసింహారావు, చల్లా వెంకటనారాయణ,కనకం వెంకటేశ్వర్లు, గుర్రం తిరుమలరావు,ఇస్రం శ్రీనివాసరావు, సూదిపాక రాజబాబు,మధు మహారాజ్, కౌలూరి రవి,మిరియాల నాగరాజు, రాగా రవి, చక్కా నాగరాజు,మిరియాల శ్రీనివాసరావు, మిరియాల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకై మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి



స్వతంత్ర అభ్యర్థి జింకల కృష? ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ ప్రజల అందరికీ నా యొక్క విజ్ఞప్తి చేస్తున్నానని నేను మీ జింకల కృష? ముదిరాజ్ మన చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను.కృష? ముదిరాజ్ చేయాలనుకుంటున్న గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు మరియు మ్యానిఫెస్టో వివరాలు తెలియజేశారు. 1.బస్సులు మన గ్రామం నుండి రావడానికి రవాణా శాఖ మంత్రి మరియు ఆర్టీసీ ఎండీ లకు మరియు మన ఎమ్మెల్యే కు మన ఊరు ప్రజలు పడుతున్న కష్టాలను క్లుప్తంగా వివరించి బస్సులు ఊర్లో నుండి శాశ్వతంగా రావడానికి కృషి చేస్తాను. 3 మన గ్రామంలో కోతుల నివారణ కొరకు ప్రతి సంవత్సరం కోతులను పట్టిస్తారని అన్నారు,3, రోడ్డు కింద మరియు నిమజ్ గడ్డ ముస్లిం కాలనీ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని కృషి చేస్తానన్నారు 4, వయోవృద్ధుల కోసం గ్రామపంచాయతీ వద్ద మూడు నెలలకు ఒకసారి వైద్య క్యాంపులు నిర్వహించి బీపీ షుగర్ ఉన్న వారికి ఉచిత మందులు పంపిణీ కటి సమస్యల చెకప్ చేయిస్తాను.5, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఏటా అధిక శాతం ఉత్తీర?తలో పాస్ అయిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం మొదటి రెండవ ర్యాంకు సాధించిన వారికి నగదు ప్రోత్సాహం ఉంటుంది మొదటి ర్యాంకు వారికి 10000 సెకండ్ ర్యాంక్ వారికి 5000 రూపాయలు నగదు ప్రోత్సాహం అందిస్తాను 6, ప్రైమరీ స్కూల్ మరియు హై స్కూల్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఏటా క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తాను7 కంకర మిషన్ కంపెనీలలో జరుగుతున్న ప్లాస్టిక్ వల్ల ప్రజల ఇండ్లకు జరుగుతున్న ప్రమాదాన్ని తగ్గించడానికి ఉన్నతాధికారులతో మరియు ప్రజాప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు డబల్ బెడ్ రూమ్ లో నివసిస్తున్న ప్రజలకు శాశ్వత నీటి కొరత లేకుండా చూస్తానని అన్నారు హై స్కూల్ దగ్గర నుండి బోరల గూడెం స్టేజి వరకు డబల్ రోడ్డు నిర్మాణాన్ని కృషి చేస్తారని అన్నారు 10 , మల్కాపురం హైవే దగ్గర మరియు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర బస్టాండ్ నిర్మాణాన్ని కృషి చేస్తానన్నారు 11, ప్రతి ఏట శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మరియు బోనాలు ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తాను దయచేసి మల్కాపురం గ్రామ ప్రజలు అందరూ నాకు సపోర్ట్ చేసి గ్రామ సర్పంచ్ గా గెలిపించగలరని పేరుపేరునా ప్రతి ఒక్కరిని కొరారు.గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు మల్కాపురం గ్రామం నా ప్రాణం నా ప్రజలు చిన్ననాటి నుంచి నేర్చుకున్న ఒక్క మాట మన ఊరు మంచిగా ఉండాలి అని మన ప్రజలు మంచిగా ఉండాలి అదే నా హృదయం అదే నా బాధ్యత అదే నా వాగ్దానం ఎవరైనా సమస్య వచ్చినా దండు మల్కాపురం గ్రామ ప్రజలకు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జింకల క్రిష? ముదిరాజ్ ఒరిజినల్ బాండ్ రాసి గ్రామ ప్రజల ముందు ఉంచడం జరిగింది. 12, మన దండు మల్కాపురం గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తాను వృద్ధులు చేతకాని వాళ్లు సొంత పనులు చేసుకోలేని వాళ్లకు అండగా ఉండి వారికి కావలసిన ఆహారం ఏర్పాటు చేస్తాను 14 మన ఊరిలో కోతుల సమస్య చాలా ఉన్నది వాటిని ఎప్పటికప్పుడు పట్టిస్తాను 15, రైతులకు మరియు మన గ్రామంలోని ఇండ్లపైన సోలార్ కరెంటు కనెక్షన్ పెట్టించడానికి ఏర్పాటు చేస్తాను 16,యువతి యువకులకు స్వయం ఉపాధి కల్పించి నా వంతు కృషి చేస్తాను దండు మల్కాపురం గ్రామములో కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు అది నా సమస్యదగా ప్రతి ఇంటి ఎదుట దూళి లేచిన అది నా ఇంటి ఎదుట లేచినట్టే అనిపించే అనుబంధం ఇది ఈ గ్రామం నాకు ఓటర్లు వారికి సేవచేయడానికి గ్రామ ప్రజల ముందుకు వస్తున్నానని అన్నారు.మీ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్ గా గెలిపియగలరని కోరారు.



# ఆల్ ఇండియా బంజారాసేవసంఘం రాయచూర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా

– శ్రీ వెంక్కప్ప పూజారి నీర్ మన్వీ పూర్యా నాయక్ తాండా –రాయచూర్ జిల్లా గారిని ఈ నెల ఒకటవ తేదీన సోమవారం నియమించారు ఇట్టి విషయం తెలుసుకున్న సేవాలాల్ సేన ఉపాధ్యక్షుడు జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం ఉమ్మిత్యాల తండా కు చెందిన యన్. రవి నాయక్ , వి శ్రీను రాయచూరు జిల్లాలోని ఆయన నివాసం దగ్గర ఆయనను మర్యాదపూ ర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగినది. మీ ఆశీస్సులు సహాయ సహకారాలు మా జోగులాంబ గద్వాల జిల్లాకు అందించాలని కోరడం జరిగింది.



# ట్రస్మ వైరాడివిజన్ కమిటీ ఏకగ్రీవంగా

## ఎన్నికఅధ్యక్ష, కార్యదర్శులుగా బి. కిరణ్, టి కె. ప్రసన్నన్

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం(ట్రస్మ) సర్వసభ్య సమావేశం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి అన్నారు. ప్రాథమిక పాఠశాలల రెన్యువల్ గుర్తింపు కూడా 10 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ , విద్యా శాఖ అధికారి , జిల్లా రవాణా శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి చింతకాని, బోనకల్, వైరా , కొణిజర్ల, తల్లాడ ఏన్కూరు మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందరరేగా వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రస్మా డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన బోడేపూడి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ యూనివర్సల్ విద్యాలయానికి చెందిన టి కె. ప్రసన్నన్, ట్రెజరర్ గా జె.నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా మారిమ్మాక్యులేట్ కరెస్పాండంట్ యమునా దాస్, గౌరవాధ్యక్షుడుగా పల్లిపాడు కు చెందిన ఎన్. మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏన్కూర్ సాయి విద్యానికేతన్ కు చెందిన ఇంద్రారెడ్డి, ఈసీ మెంబర్గా వీరపనేని మల్లికార్జునులను ఎన్నుకున్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా బాధ్యులు సంక్రాంతి రవికుమార్, కొట్టగిరి ప్రవీణ్,పోతినేని భూమేష్, ఠాగూర్ విద్యాలయం కరెస్పాండంట్ రవి, ఉమాశంకర్ ఉమా , మల్లెంపాటి రంజిత్ తో పాటు ఆరు మండలాల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు.



# మాజీ సర్పంచ్ మంగమ్మ గారికి

## పూలమాల వేసి నివాళులు అర్పించిన సండ్ర

ప్రజాగొంతుక రిపోర్టర్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు పెనుబల్లి మండలం మండలపాడు గ్రామానికి చెందిన %వఞ దీతీం% సర్పంచ్ తడికమల్ల మంగమ్మ గారు ఈ రోజు ఉదయం అనారోగ్య నిమిత్తం మృతి చెందేరు అట్టి విష్యం తెలుసుకొని ఇంటివద్దకు వచ్చి పూల మాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు, వారి వెంట %వఞ% ఎంపీటీసీ కాకటి ప్రకాష్, కోట ప్రభాకర్,%ం\% గౌస్, మోరంపూడి మధు, మాగం రాఘవాలు, ఎటుకూరు శ్రీను, మరకాల చంటి, మరకాల వెంకీ ,మరకాల మధు, దొంతిని భాస్కర్ రావు, ఎటుకూరి నరసింహారావు, పోతురాజు దానిల్,తదితరులు పాల్గొన్నారు.

# కరాటే కుంగ్ ఫులో గోల్డ్ మెడలు సాధించిన వరుణ్ తేజ్ ఆరాధ్య




జగిత్యాల జిల్లా డిసెంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ వీర మార్షల్ ఆర్ట్స్ సొసైటీ ఆఫ్ ఇండియా1వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్‌షిప్-2025ఆదివారం 07 డిసెంబర్, 2025న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నిర్వహించినటువంటి మార్షల్ ఆర్ట్ స్టేట్ లెవెల్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ పోటీల గాను గొల్లపల్లి మండలం రంగధాముని పల్లె గ్రామానికి చెందిన మాటేటి తిరుపతి కుమారుడు మాటేటి వరుణ్ తేజ్ మరియు మాటేటి ఆరాధ్య కూతురు కరాటే కుంగ్ పూ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన వీరికి తల్లిదండ్రులు మరియు మాస్టర్ అభినందనలు తెలియజేశారు, పిల్లలను ఉద్దేశించి తిరుపతి మాట్లాడుతూ, కింగ్ పూ కరాటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు,మానసికంగా, శారీరకంగా,ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యం గా ఉంటారని తెలిపారు.అదేవిధంగా,విద్యార్థినికి శిక్షణ ఇచ్చి నటువంటి మాస్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే గ్రామ అభివృద్ధి జరగలేదు

స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి సత్యనారాయణని గెలిపించండి.. గొల్లూరి శ్రీశైలం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. మాజీ వార్డు సభ్యులు గొల్లూరి శ్రీశైలం మాట్లాడుతూ... నేను బలపరిచినటువంటి పాతర్ల సత్యనారాయణ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా.. ఉన్నారంటూ.. ఎంతోమంది నాయకులను చూసాం.. వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే జరిగింది . గ్రామ అభివృద్ధి జరగలేదు అంటూ ఘాటుగా విమర్శలు చేస్తూ.. సత్యనారాయణ ని గెలిపిస్తే.. పశువుల దావకాన ఏర్పాటు తో పాటు హైస్కూల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం అలాగే గ్రామంలో.. బస్ స్టాప్ ఏర్పాటు చేస్తాం అలాగే టాయిలెట్స్ నిర్మిస్తాం.. పెద్దపులినాగారం గ్రామం నుండి ఏనుగు చెరువు తండ వరకు లైటింగ్ ఏర్పాటుతోపాటు స్మశాన వాటికను ఏర్పాటు చేస్తాం. గ్రామానికి ఏవైతే రెండు తండాలు ఉన్నాయో తండాల అభివృద్ధికి మా వంతు సహాయం చేస్తాం అలాగే మహిళలకి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేయడం జరిగింది ఇవన్నీ జరగాలంటే గొల్లూరి శ్రీశైలం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాతర్ల సత్యనారాయణ కి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసినప్పుడే గ్రామ అభివృద్ధి జరుగుతుందని గ్రామస్తులు అందరికీ విజ్ఞప్తి చేయడం జరిగింది



## చిన్నారి శ్రీ వాన్య ను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావులి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు కార్యక్రమంకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి హాజరు ...తల్లాడ మండలం అన్నార గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చీకటి వెంకటేశ్వర్లు శాంత దంపతుల మనుమరాలు (చీకటి శ్రీనివాసరావు శరణ్య దంపతుల కుమార్తె ) చిన్నారి శ్రీ వాన్య పుట్టు వెంట్రుకల మహోత్సవ కార్యక్రమం స్థానిక శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన విద్యనభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థితిలో నిలవాలని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి ఆ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,గోపాలపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు దిరిశాల బాబురావు,యంద్రాతి రామారావు,కావూరి ముత్తయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.



సర్పంచ్ అభ్యర్థి చిట్టెల లక్ష్మీ.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపల గూడెం గ్రామంలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించి నన్ను గెలిపిస్తే ఎల్లపుడూ గ్రామానికి అండగా ఉండి సేవ చేస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిట్టెల లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో గ్రామ సర్పంచిగా ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. అదేవిధంగా మండలంలోనే మన గ్రామ రూపురేఖలు మారుస్తానని తెలిపారు.గ్రామానికి సేవ చెయ్యడంమేనా ప్రథమ లక్ష్యంగా పెట్టుకొని మీ ఇంటి పెద్ద కూతురిగా నన్ను ఆశీర్వదించి ఓటేయండి.మీ అందరి చల్లని దీవేనాలే నాకు శ్రీ రామ రక్ష అన్నారు.తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద మనసుతో అలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశల వారీగా పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టు కుంటానని తెలిపారు.గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్ధి కొరకు కట్టుబడి పార్టీలకు అతీతంగా తాను పని చేస్తానని పేర్కొన్నారు.ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం నాకు కల్పించాలని కోరినారు.



## తల్లాడలో ఘనంగాజరిగినఅయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

మహా అన్నదానం కార్యక్రమం కి భారీగా హాజరైనా భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తల్లాడ అయ్యప్ప పీఠం గురు స్వాములుతల్లాడ శ్రీ లక్ష్మీనరసింహ ఫ్రూట్స్ చాంబర్ లో అర్చకులు మణికంఠ గురు స్వామి చే అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.భారీగా హాజరైన అయ్యప్ప భక్తులు, మహా అన్నదాన కార్యక్రమంను తల్లాడ అయ్యప్ప పీఠం గురు స్వాములు ఈలప్రోలు. లాలయ్య, పెరిక. నాగేశ్వరావు (చిన్నబ్బాయి ), సరికొండ. శ్రీనివాస రాజు,ప్రారంభించారు. ఇరుముడి కార్యక్రమం కి చుట్టుపక్కల గ్రామాల నుంచిభారీగా హాజరయ్యారు.ఇరుముడి కార్యక్రమానికి వచ్చినటువంటి భక్తులకి తీర్థ ప్రసాదాలు, మరియు అన్న ప్రసాదం చేశారు.ఈ కార్యక్రమం కి సుమారుగా 5 వేల మంది హాజరైనారు. ఎంతో వైభవంగా కన్నుల పండుగ ఇరుముడి కార్యక్రమం జరిగింది.మొత్తం 80 మంది స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమల బయలుదేరారు.41 రోజులు కఠోర దీక్ష పూర్తి చేసి వచ్చినటువంటి భక్తులకి మహా అన్నదానం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గురు స్వాములు ఈలప్రోలు. లాలయ్య, పొన్న. శ్రీకాంత్, బయ్యావరపు. బాలకృష?, పెరిక. నాగేశ్వరావు (చిన్నబ్బాయి ),బొడ్డు. మల్లయ్య,ధూపాటి నరేష్ రాజు,భద్ర రాజు,అనుమోలు. క్రిష?,వేమిశెట్టి. దిలీప్, మణికంఠ, వీరభద్రం, గాజుల. నరేంద్ర, గాజుల. నరేష్, బొడ్డు. సత్యం, రాగం. నాగేశ్వరావు, తదితరులు స్వాములు పాల్గొన్నారు.

## నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం



జగిత్యాల జిల్లా డిసెంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గందె వెంకట మాధవరావు, చైర్మన్ పి ఏ సి ఎస్ చందూలీ పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. బహుజనులు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వర్గాలు మూతికి కుండా, నడుముకు తాటాకు కట్టుకుని దుర్భర జీవితం గడిపిన నేపథ్యంలో అంబేద్కర్ ఎన్నో అవమానలు ఎదురైనా ఉన్నత చదువులు చదివి విద్యా అనే ఆయుధం ద్వారా భారత దేశ రాజ్యాంగం రచన బాధ్యతలు మోసి పిడిత వర్గాల బలం, బలగం అయ్యారని కొనియాడారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి గందె వెంకట మాధవరావు మాట్లాడుతూ.అంబేద్కర్ ఆశయాలకు అంబేద్కర్ స్మరణ కార్యక్రమంలాంటివి భవిష్యత్ తరాలకు వారధులు అని అభిప్రాయపడ్డారు. మహనీయుడు భౌతికంగా లేకపోయినా సిద్ధాంతం, ఆశయాలు, లక్ష్యాలు భవిష్యత్ తరాలకు కొనసాగించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నడుస్తున్న తరుణంలో ధనిక, పేద, కులం, మతం తేడా లేకుండా ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి ఓటర్ దగ్గర వెళ్లి ఓటు వేయుటకు కోరుతున్నారు. అంబేద్కర్ భారత పౌరుడైన వయోజనునికి ఓటు హక్కు రాజ్యాంగం బద్ధంగా ఎలాంటి వివక్ష లేకుండా కల్పించారు. అలా తమ పాలకులను ఎన్నుకొనుటకు అవకాశం కల్పించారని తెలిపారు. అంబేద్కర్ జన్మదిన ఏప్రిల్ 14 న తనకు కూతురు జన్మించిందని అది నాకు జీవితంలో గొప్ప అదృష్టంగా భావిస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమం నిర్వాహకుడు నల్ల శ్యామ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు, కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కంటె అంజయ్య ప్రధాన కార్యదర్శి పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కడమండ వెంకటి, దాసండ్ల కమలాకర్, పొనగంటి రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు.



## దేవి పార్థివదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/7 పినపాక మండలం కొండాయిగూడెం. ఎర్రిపల్లి గ్రామానికి చెందిన సూరిబాబు కుమార్తె దేవి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గ్రామానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి చివరి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యుల వద్ద నిలిచి వారి దుఃఖాన్ని పంచుకుంటూ ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే , ఎల్లప్పుడూ తమ సహాయం అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గొల్లపల్లి మండలంలో డా. బి.ఆర్ అంబేద్కర్ స్మరణం



జగిత్యాల జిల్లా డిసెంబర్ 7 ప్రజా గొంతిక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లో ప్రతి ఆదివారం గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా ఎర్ర సంపత్ ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొని గొల్లపెల్లి మండలంలోని డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళ్లు అర్పించరు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోని ప్రతి ఆదివారం జరిగె అంబేద్కర్ స్మరణం కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయం అని కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పీఠికను కచ్చు కొమరయ్య సబ్యులు అందరి చేత చదివి వినిపించారు. అనంతరం ఎర్ర సంపత్ ఆర్య వైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ అంటరానితనం,కుల నిర్మూలన కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచనలో కృషి,సామాజిక సమానత్వం కోసం చేసిన ఉద్యమాలు.అలాగే ఆయన స్ఫూర్తితో సాగే 'జై భీమ్' నినాదాల గురించి, తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు కి అభినందనలు తెలిపారు. హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో కచ్చు కొమురయ్య, న్యాయ వాది చిర్ర దిలీప్, బోనగిరి మల్లారెడ్డి,వెలిచాలా బుచ్చన్న, క్యాస సతీష్,బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఉపాధ్యక్షులు తుడుం నర్సయ్య, సామల వీరస్వామి,వేల్పుల రాజేష్, జెరిపోతుల అంజయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలపర్చిన మదారిగూడెం గ్రామ పంచాయతీ 4వ వార్డు మెంబర్ గా.... మహమ్మద్ తజియా సలీం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:07 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మదారిగూడెం గ్రామపంచాయతీ నాలుగో వార్డు మెంబర్గా మహమ్మద్ తజియా సలీం ప్రచార కార్యక్రమం లో పాల్గొన్నారు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం08 డిసెంబర్2025

# అవకాశం ఇవ్వండి...
# అభివృద్ధి చేసిచూపిస్తాము



పోసాని పల్లి డిసెంబర్ 07 ( ప్రజా గొంతుక )చౌటకూర్ మండల పరిధిలోని పోసానిపల్లి లో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ పల్లె రేణుక తో పాటు వార్డ్ మెంబెర్ గా పోటీ చేస్తున్న తనకు ప్రజలు ఒకసారి ఆశీర్వదించి అవకాశం ఇస్తే.. వార్డు అభివ ృద్ధికి చేస్తానని 7వ వార్డు అభ్యర్తి బోయిని జనార్దన్ ఓటర్లను కోరుతున్నారు. తనకు అవకాశం ఇచ్చి గ్యాస్ పొయ్యి గుర్తు ఓటేసి గెలిపిస్తే తన వార్డుతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తూ.. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశలు కల్పించేదుకు క ృషి చేస్తానని తెలిపారు. ఓటర్లందరూ తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

# సర్పంచిగాఆశీర్వధించిగెలిపించండి



జగిత్యాల జిల్లా డిసెంబర్ 7 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగళపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివ ృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించాలని కొంర్ర గంగారెడ్డి అన్నారు.ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివ ృద్ధి పథంలో పయనించే విధంగా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.గత పాలనకు పదేళ్ళ కాలంలో జరుగని అభివ ృద్ధిని నేను చేసి చూపిస్తానని అన్నారు.గ్రామ ప్రజలు తమ అమూల్య మైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా సేవకునిగా పనిచేస్తానని ప్రజలను కోరారు.

# మనమే గెలవపోతున్నాం

ఒక్క అవకాశంతో వంద సంవత్సరాలు గుర్తుండే పనులు చేస్తా%శీ రెబల్ అభ్యర్థి సురేందర్ సునారికాని కన్నాయిగూడెం // ప్రజా గొంతుక // ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ రెబల్ అభ్యర్థి సునారికాని సురేందర్ ఇంటి ఇంటికి తిరిగి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఓటర్లతో మీకు ఎన్నిడబ్బులు ఇచ్చిన ఒక్కరోజులో ఖర్చు అవుతాయి నేను వంద రూపాయలు ఇవ్వను మీకు వంద సంవత్సరాలు గుర్తుండే విధంగా పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. మన పంచాయతీలో అనేక సమస్యలు ఉన్నాయి.నేటి వరకు త్రాగునీటి కోసం అవస్థలుపడుతున్నారు. సరైన రోడ్లు, డ్రైనేజీలు లేవు, అభివ ృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మన గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఓటు వేసి ఆశీర్వధించాలని, మీరు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయనని మీ ప్రతీ సమస్యకు ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు.ఇతని వెంట బుట్టాయిగూడెం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# బూరుగుపల్లి ఫారెస్ట్ పరిధిలో పులి సంచారం



జాగ్రత్తగా ఉండాలి–అటవీ అధికారుల సూచన భీమారం మండల ప్రజాగొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:భీమారం మండల కేంద్రంలోని బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో పులి కదలికలు వెలుగులోకి రావటంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు అడవుల్లో పులి సంచరిస్తున్నట్లు యంత్రాంగం ఆధారాలు సేకరించింది దీంతో పులి సంచారానికి భంగం వాటిల్లకుండా సంరక్షణ ఏర్పాట్లు చేస్తున్నారు. పశువుల కాపరులతో పాటు ఇతరుల వ్యక్తులు తమ అనుమతి లేకుండా అటవి లోకి వెళ్ళకూడదు అంటూ ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో పత్తి సేకరణ ధాన్యం కోతలు నడుస్తుండడంతో కూలీలు రైతులు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బూరుగుపల్లి, నర్సింగాపూర్, కాజిపల్లి గ్రామస్తులను అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.




# భద్రాచలం ఆర్టీసీ డి ఎం కి కృతజ్ఞతలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం డిపో మేనేజర్ పి జంగయ్య ఇటీవల పైడిగూడెం గౌరారం బస్ రోడ్డు ను పరిశీలించడానికి విచ్చేసిన సందఠరేగా ఆదివారం మరియు మిగతా సెలవు దినాల్లో కూడా బస్ సర్వీస్ ను నడపాలని ప్రయాణికులు మరియు స్కూల్ పిల్లలతో కలిసి టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యపై స్పందించిన భద్రాచలం ఆర్టీసీ డిఎం ఆదివారం నుంచి గౌరారం బస్సును ప్రారంభించారు. ఈ సందఠరేగా కనుబుద్ది దేవా మాట్లాడుతూ సుమారు 15 గ్రామల ప్రజలకు బస్ సర్వీస్ ఎంత ఉపయోగంగా ఉంటుందని వ్యాపారస్తులు,అప్రంటీస్ విద్యార్థులు, షాప్స్ లో పనిచేసే చిరు ఉద్యోగులు మరియు ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.



# బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన పేషెంట్, కుఆర్థికసహాయం అందజేసిన...

గద్వాలసోషల్,రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు.ప్రజాగొంతుకజిల్లాప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబగద్వాలజిల్లా.జోగులాంబగద్వాలజిల్లా మల్దకల్ మండలం బిజ్వారంగ్రామానికిచెందినఫౌలన్నతండ్రిసవారన్నది నిరుపేదకుటుంబంగత కొంత కాలం నుంచి పౌలన్నకుబ్రెయిన్,స్ట్రోక్ వచ్చిపెరాలసిస్,రావడంతోరెండుకాళు పడిపోయిమంచంకేపరిమితమయ్యాడు.

ఈయనకు భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. ట్రీట్మెంట్ కోసం ఇప్పటికే చాలాడబ్బులు ఖర్చు పెట్టామని హాస్పిటల్ ఖర్చులకు కొంత ఆర్థిక సహాయంఅందిస్తేఆరోగ్యాన్ని బాగు చేసుకొని పనిచేసుకునికుటుంబాన్ని పోషించుకుంటానని సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్,నురిక్వెస్ట్,చేయడంతోటీంసభ్యులుబిజ్జారంగ్రామంకువెళ్లిఫౌవులన్నను పరామర్శించి ఆయనకు టీమ్ ద్వారా రూ42,300/–రూపాయలనుటీంసభ్యులచేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలోమహేష్,సంజీవ్,బెంజావేను,వెంకట్రాముడు,షకీల్,ఈశ్వర్,ఆంజనేయులు,అశోక్,మైరాముడుతదితరులుపాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ టౌన్ కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు దిగోదు నరసింహ చారి గారి ఆదేశాల మేరకు విశ్వబ్రాహ్మణ జిల్లా ఉపాధ్యక్షులు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట టౌన్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. టౌన్ అధ్యక్షుడిగా సుద్దోజునరసింహచారి,ఉపాధ్యక్షులుగా మహంకాళి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోడూరి వెంకటేశ్వర్లు కోశాధికారిగా కోడూరి కార్తీక్ ,గౌరవ అధ్యక్షులుగా కోడూరి రాములు ,కోడూరి వెంకట చారి, మహంకాళి వెంకటయ్య, కోడూరు సిద్ధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులకు ఉపాధ్యక్షులు మండల కమిటీ సభ్యులకు సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . సంఘం సభ్యుల అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఎవరికీ ఆపద వచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరి ప్రశాంత్, మహంకాళి ఉపేందర్ ,మహంకాళి యాదగిరి,మేడోజు శ్రీనివాస్, గడ్డోజు మల్లేశం, గొల్లపల్లి ఉపేందర్, మహంకాళి ఉపేందర్, తంగళ్ళపల్లి రమేష్, మడిపోజు వెంకటేశ్వర్లు ,మడిపోజు ఆంజనేయులు, కోడూరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే మా పార్టీ...

## స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గంధ మల్ల ఆనంద్..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మాకు ఏ పార్టీ లేదని ప్రజలే మా పార్టీ అని బచ్చన్నపేట స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గంధమల్ల ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి తండ్రి గంధ మల్ల ఇస్తరి గతంలో సర్పంచిగా ఉన్నప్పుడు గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలియజేశారు. ఇప్పుడు తనని గెలిపిస్తే మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని నిరుపేదలకు ,ఇండ్లు ,రేషన్ కార్డులు అందే విధంగా ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. తనకు వచ్చిన లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

# లింగంపల్లి గ్రామ ప్రజల సమస్యలు తీర్చటం నా ప్రధాన లక్ష్యం..





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు జవాబుదారిగా పనిచేస్తానని తెలియచేస్తూ ఇంటి ఇంటి ప్రచారం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఒగ్గు. కవిత రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క అన్న ,అక్క మరియు చెల్లెమ్మలకు మీ అమూల్యమైన ఓటును నాకు కేటాయించిన ఉంగరం గుర్తు సీరియల్ నెంబర్ ఒక్కటి మీద వేసి గెలిపించగలరని కోరారు. గ్రామ ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా సాధారణ కుటుంబ మహిళ గా పోటీ చేస్తున్న అని తెలిపారు.ప్రచారంలో ప్రజలు సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు.గ్రామంలోని అన్ని వార్డు లో డ్రైనేజ్, రోడ్లు, మౌళిక సదుపాయాలతో పాటు సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేరుస్తానని తెలియచేశారు.ఈ ప్రచారం లో వార్డు సభ్యులుగా బరిలో నిలిచిన అభ్యర్థులు అన్నెబోయిన.నరహరి, గాదర్ల. బాలరెడ్డి,చాప.సుమలత, గాదర్ల.మమత,బండి. సుధాకర్,బండి. స్వప్న, బండి.రమేష్, బొడ్డు.బాబు, పుట్ట.చంద్రయ్యా,కుక్కల. నరేష్ తో పాటు గ్రామ పార్టీ సీనియర్ నాయకులు,మహిళలు,గ్రామస్థులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న ప్రచారం లో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కొత్త గ్రామపంచాయతీ గ్రామంలో అనేక సమస్యలు

## సర్పంచిగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తా...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** కొత్త గ్రామపంచాయతీగా ఏర్పడిన గోపాల్ నగర్ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని తనకు ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గిరబోయిన సృజన బాల సిద్ధులు అన్నారు. తమకు వచ్చిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గోపాల్ నగర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ, బస్టాండు, విద్యుత్ తీగల సమస్య ,సిసి రోడ్లు, అండ్ డ్రైనేజీ సమస్య ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి తను కృషి చేస్తానని ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు.

# సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** మమ్మల్ని సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే సొంత నిధులతో గోపాల్ నగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు గోపాల్ నగర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న సిసి రోడ్లు, బస్టాండు, విద్యుత్ తీగల సమస్య, డ్రైనేజీ సమస్య, గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి అవసరమైతే సొంత నిధులతో నిర్మించి ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజాసేవ చేయడమే మా లక్ష్యమని మాకు వచ్చిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్, గంగారబోయిన ఐలయ్య, పిట్టల రాములు, నీల జంపయ్య, నాగభూషణం, సిరిపాటి సాయి తదితరులు పాల్గొన్నారు

# నా రాజకీయ జీవితం ప్రజాసేవకే...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా గూడ సిద్ధారెడ్డి ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా రాజకీయ జీవితం ప్రజాసేవ కే అంకితం చేశానని అన్నారు.గత 40 సంవత్సరాల నుండి గ్రామంలో రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉన్నానని పేర్కొన్నారు. 2001 నుండి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో మండలం నుంచి పాల్గొన్న మొదటి వ్యక్తిగా పేర్కొన్నారు. గ్రామంలో గతంలో ఎంపిటిసి గా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డానని పేర్కొన్నారు. ఈసారి గ్రామ సర్పంచ్ జనరల్ సీట్ రావడంతో తనకు అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజల్ని కోరారు. గ్రామంలోని ప్రతి సమస్యను తన సమస్యగా భావించి ప్రజల కష్టాలలో భాగం పంచుకుంటానని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్ గా ఎన్నుకున్న వెంటనే పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు సమన్యాయం చేస్తానని పేర్కొన్నారు.

# మార్పు కోరుతున్న ప్రజలు



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో ప్రజలు పాలనలో మార్పు కోరుకుంటున్నారని బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి సద్ది సోమిరెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన ప్రచారంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి తనకు వచ్చిన ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లిన ఎవరిని అడిగినా ప్రజలు పాలనలో మార్పు కోరుకుంటున్నారని, అందుకే నేను బరిలో ఉన్నానని తెలియజేశారు. తను గెలిపిస్తే పాలనలో మార్పు తేవడమే కాకుండా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల కోసమే పాలన ప్రజలు సంక్షేమమే పరిపాలన అనే నినాదంతో ముందుకు వెళ్తానని వారికి క్షేమమే తన పరిపాలనకు నిదర్శనం అవుతుందని అందుకే వచ్చిన ఈ అవకాశాన్ని సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న ఫిరోజ్ ప్రచారం





**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** మండలంలోని, పోచన్నపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఫిరోజ్ ప్రచారం జోరు అందుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని దుర్గమ్మ గుడి నుండి ప్రచారం ప్రారంభించి గ్రామంలోని గడపగడపకు తన కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. గ్రామంలో అవినీతిని ,అక్రమాలను సహించేది లేదని, అవినీతి రహిత గ్రామ సర్పంచ్ పాలన కొనసాగిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలందరికీ ప్రభుత్వం తరఫున పోరాడి గ్రామస్తుల సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. గ్రామంలోని ప్రజలందరికీ మంచినీటి సమస్య లేకుండా, మరియు మురికి నీటి కాలువల సమస్య తీరుస్తాను తెలియజేశారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, మరియు పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులోకి సేవలు తెస్తా..



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** గతంలో రెండుసార్లుగా వార్డ్ నెంబర్ గా పని చేసిన అనుభవం ఉందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అల్వాల నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండుసార్లు ఎన్నికైన వార్డుకు మొత్తంలో సిసి రోడ్లు,విద్యుత్ దీపాలు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ముఖ్యంగా మరుగుదొడ్లు లేక మండల మరియు మండలానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తను మరుగుదొడ్ల నిర్మాణం చేపడతానని పేర్కొన్నారు. మండల ప్రజలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని మరి ఏదైనా కార్యాలయంలో దళారులను సంప్రదించకుండా సరియగు సమయంలో సేవ చేస్తానని తెలియజేశారు. మండల ప్రజలు నన్ను సర్పంచిగా గెలిపిస్తే పేదలకు అందరికీ సౌకర్యవంతమైన ఫంక్షన్ హాల్ నిర్మించి మండల ప్రజలందరూ తమ శుభ కార్యక్రమాలు అక్కడ చేసుకునే విధంగా తోడ్పాటు అందిస్తానని పేర్కొన్నారు. తనకు వచ్చిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.